రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు ; 7396014218 / 6302990763 సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665



# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 41 | గురువారం 6 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 41 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 THURSDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## సీఎంలకు బీఆర్ నాయుడు ఉత్తరం- టీటీడీ కోసం



అమరావతి: తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం నాడు 64,861 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 19,639 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.65 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.స్వామివారి దర్శనం కోసం భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో వేచివుండనక్కర్లేదు. క్యూలైన్ల ద్వారా నేరుగా దర్శనానికి వెళ్లొచ్చు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాలను నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం సంకల్పించింది. హిందూ ధార్మిక ప్రచారంలో భాగంగా టీటీడీ తరపున ఆధ్యాత్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది.అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని సేకరించే పనిలో పడింది టీటీడీ. ఈ క్రమంలో పాలక మండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు రంగంలోకి దిగారు. రాజధానుల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి కొంతమేర స్థలాన్ని ఉచితంగా కేటాయించాని కోరుతూ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు.దేవా లయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదని, సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయని బీఆర్ నాయుడు ఈ లేఖలో పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని, ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేస్తోన్నారని, ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని అభిప్రాయపడ్డారు.దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా శ్రీవారి ఆలయాలు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కోట్లాదిమంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తోన్నారని గుర్తు చేశారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబును కలిసి ఆశీస్సులు అందుకున్న ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ విజేత శ్రీనివాసులు నాయుడు

**ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు**
**ఘనవిజయం సాధించిన పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు**
**తన విజయానికి కూటమి సహకరించిందంటూ చంద్రబాబుకు ధన్యవాదాలు**
**శ్రీనివాసులు నాయుడిని అభినందించిన చంద్రబాబు**



అమరావతి: ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. శ్రీనివాసులు నాయుడు ఇవాళ ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిసి ఆశీస్సులు అందుకున్నారు. తన విజయానికి అన్ని విధాలా సహకారం అందించారంటూ ముఖ్యమంత్రికి, కూటమి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి గెలిచినందుకు శ్రీనివాసులు నాయుడిని సీఎం చంద్రబాబు అభినందించారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించార. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... టీచర్ల సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విధానాల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకున్నాకే నిర్ణయాలు ప్రకటిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## 'అన్నదాత సుఖీభవ' పథకంపై కీలక ప్రకటన చేసిన అచ్చెన్నాయుడు



అమరావతి: మే నెల నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగిన రైతులందరికీ రూ. 20 వేల నగదు అందజేస్తామని చెప్పారు. కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' అమలుపై విధివిధానాలను ఖరారు చేస్తున్నామని తెలిపారు. రైతులను గత వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని... కూటమి ప్రభు త్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. వైసీపీ పాల నలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. భూసార పరీక్షలు లేవు, వ్యవసాయ యంత్రాలు లేవు, పంటల బీమా చెల్లింపులు లేవని దుయ్యబట్టారు. తాము రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మరో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడు దాం ఆంధ్ర'లో భారీ అవినీతి జరిగిందని చెప్పారు. ఈ విష యాన్ని లోతుగా పరిశీలించడా నికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్

**పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు**
**జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్**
**అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు**



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర్ణయించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు.

## జగన్ వ్యాఖ్యలకు మంత్రి నాదెండ్ల కౌంటర్



అమరావతి: 11 సీట్లు వచ్చిన వాళ్లకు కూడా ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లడం బెటర్ అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం... పవన్ కార్పొరేటర్ కు తక్కువ, ఎమ్మెల్యేకి ఎక్కువ అని జగన్ ఇవాళ వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, జగన్ కామెంట్స్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. క్రిమినల్ మైండ్ తో వ్యాఖ్యలు చేసినట్టుగా ఉందని విమర్శించారు. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి మరీ పవన్ కల్యాణ్ ను విమర్శించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "నువ్వు కోడికత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ అని మేం అనలేమా? ఏ విధంగా బాబాయ్ హత్య జరిగిందో అందరికీ తెలుసు కదా! నోరుంది కదా అని వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదు" అంటూ నాదెండ్ల ధ్వజమెత్తారు. ఇక జగన్ ను వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యే అంటూ నాదెండ్ల ఎద్దేవా చేశారు. "సాధారణంగా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈయన మాత్రం శాసనసభకు రాడు... తరచుగా బెంగళూరుకు వెళుతుంటాడు. మీరు ఏ విధంగా ప్రజా సమస్యలపై నిలబడతారో చెప్పండి. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు... ఆ నిర్ణయాన్ని మీరు గౌరవించాలి కదా" అంటూ నాదెండ్ల వ్యాఖ్యానించారు.

## ఆ ఖర్చును విజయసాయిరెడ్డి కూతురు నుంచి రాబట్టండి: ఏపీ హైకోర్టు



అమరావతి: విశాఖలోని భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై ఏపీ హైకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. సీఆర్ జడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడంపై హైకోర్టు సీరియస్ అయింది. వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపై కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. బీచ్ లో గోడను తొలగించి ఆరు అడుగుల పునాదిని అలాగే వదిలేయడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. గోడ వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులతో కమిటీ వేయాలని... గోడ కూల్చివేత ఖర్చు, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని నేహారెడ్డి కంపెనీ నుంచి రాబట్టాలని ఆదేశించింది. ఆ కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అప్పుడే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీలు ఉంటుందని సూచించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## జగన్ ను క్షమించి వదిలేస్తున్నాం.... అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్



అమరావతి: తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్ష నేత హోదా ఉంటేనే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉంటుందని ఆయన అంటున్నారు. ఈ నేపథ్యంలో, జగన్ కు ప్రతిపక్ష నేత హోదా అంశంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదని చట్టం చెబుతోందని అయ్యన్నపా త్రుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. సభాపతికి దురుద్దేశాలు ఆపాదించడం అంటే సభా నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. జగన్ అన్నీ తెలిసే అబద్ధాలు ఆడు తున్నారని, ఆయనను క్షమించి వదిలేస్తున్నామని తెలిపారు. జగన్ మాటలను ప్రేలాపనలుగా భావిస్తున్నామని అన్నారు.

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

అమరావతి: పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# కుటుంబ ఆరోగ్య వ్యవస్థలో పీఎంపీల పాత్ర కీలకం



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 5 : కుటుంబ ఆరోగ్య వ్యవస్థలో పీఎంపీల పాత్ర కీలకమని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విబిటి రాజు అన్నారు.కాకినాడ హెూటల్ ఆర్ఎల్ గ్రాండ్ లో కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) కాకినాడ సిటీ, రూరల్, పెదపూడి మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సిహెచ్.ఏడుకొండలు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబిటి రాజు మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబంలో ఎవరికి ఏవిధమైన అనారోగ్యం వచ్చిన ముందుగా స్పందించేది పీఎంపీ లేనని,ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న పీఎంపీలు నిబద్ధతతో సేవలందించాలని సూచించారు.జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన చికిత్స విధానాలపై అవగాహన పొంది ఉండాలని,తప్పనిసరిగా తమ పరిధిలోనే ప్రాథమిక వైద్యం అందించాలని సూచించారు.స్థానిక న్యూరో స్టార్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ మేకా అశోక్ కుమార్,డాక్టర్ శివ సాయికుమార్,డాక్టర్ సబీరా,డాక్టర్ జీవీఎన్ఆర్వీఆర్ శాస్త్రులు,డాక్టర్ డానీ లు హాజరై మాట్లాడుతూ అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో పీఎంపీలు చేయు ప్రాథమిక వైద్యం గురించి వివరించారు.ఈకార్యమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు కేఎస్. ప్రసాద్,జిల్లా కార్యదర్శి ఎండి .తానీషా,రాష్ట్ర మీడియా కన్వీనర్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి. దేవానందం,మండల కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి ఎన్. రవికుమార్,కాజులూరు మండల అధ్యక్షులు జేవీవీ. సూర్యనారాయణ, తాళ్లరేవు కార్యదర్శి ఎస్ కె. రహమాన్ షరీఫ్ లతో పాటు పీఎంపీ లు పాల్గొన్నారు.అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించారు.

# డొక్కాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనచైతన్య వేదిక



గుంటూరు (రాయల్ జర్నలిజం)మార్చి , 5 : మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ 63వ జన్మదినం సందర్భంగా గుంటూరులోని వారి నివాసంలో జరిగిన వేడుకకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తో పాటు సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డొక్కా మాణిక్య వరప్రసాద్ 1962 మార్చ్ 5న పల్నాడు ప్రాంతంలోని పులిపాడు గ్రామంలో జన్మించి ఏసి కళాశాలలో న్యాయ విద్యను అభ్యసించి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఎల్. ఎల్. ఎం పూర్తి చేసి 2004లో తాడికొండ నుండి శాసన సభ్యునిగా ఎంపికై, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా, శాసనమండలి సభ్యునిగా అవిరళ కృషి చేశారన్నారు. రాజకీయాల ప్రవేశానికి ముందు దక్షిణ రైల్వేలో అధికార పదవికి రాజీనామా చేసి క్రియాశీలక పాత్ర పోషించారని, రాజకీయాల్లో ఉంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక విషయాలను నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అతి కొద్దిమంది నేతల్లో డొక్కా మాణిక్య వరప్రసాద్ ఒకరిని కొనియాడారు. గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గుర్రం జాషువాల ఆలోచనలను, భావాలను ప్రజల్లోకి తీసుకుని రావడానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన, జిల్లాల మార్పులు తదితర అంశాలపై ప్రజా ప్రయోజనాల కోసం స్పష్టమైన వైఖరిని వినిపించే వారిని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ జీవితం ప్రజలకు మరింత చేరువ కావాలని కాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్ సైకోకి ఎక్కువ.. మానవత్వానికి తక్కువ

కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 5 : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వైకాపా అధినేత ఎమ్మెల్యే జగన్ మోహనరెడ్డి ఓ మీడియా సమావేశంలో పవన్ కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన ఆవిర్భావ సభ పాయకరావుపేట అసెంబ్లీ సమన్వయకర్త డా. మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గడచిన ఎన్నికల్లో గేమ్ చేంజర్ అని, రాష్ట్రం బాగు కోసం ఆయన త్యాగం చేసిన తీరుకు.. ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మానసిక స్థితి మారలేని జగన్ తీరుకు అసలు పొంతన ఉందా అంటూ ప్రశ్నించారు. మూడు భిన్నమైన జిల్లాల నుండి పోటీ చేసిన చరిత్ర పవన్ కు ఉందని.. కడప జిల్లాలో తప్ప రాష్ట్రంలో ఎక్కడా పోటీ చేయలేని పరిస్థితి జగన్ దన్నారు. పలు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి రావాలని పార్టీలు పవన్ కళ్యాణ్ ను ఆహ్వానిస్తున్నాయని.. దాన్ని బట్టి జగన్ తన స్థాయి ఏంటో తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.

# ఎడిషనల్ లోడ్ పై 50 శాతం రాయితీ ప్రకటించిన విద్యుత్ శాఖ...



రాయల్ జర్నలిజం(బాపట్ల)మర్చి 05 : గృహ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు మార్చి 1 వ తేది నుండి జూన్ 30వ తేది వరకు 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. ఆంజనేయులు బుదవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. గతం లో రూ.2000 గా ఉన్న ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు నేడు 50% రాయితీతో రూ. 1000 కే అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగ దారులు స్వయంగా తామే తమ ఫోన్ ల ద్వారా గూగుల్ లో ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ వెబ్ సైట్ ద్వారా గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. గూగుల్ లో ఎ.పి.సి.పి.డి. సి.ఎల్ వెబ్ సైట్ ఓపెన్ చేయగానే మనకు వాలంటరీ అడిషనల్ లోడ్ కనిపిస్తుంది. దాని పై క్లిక్ చేసి అదనపు లోడ్ ను చెల్లించవచ్చు. ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు 2000 రూపాయలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయల కడితే సరిపోతుందని తెలిపారు. సెక్యూరిటీ డిపాజిట్ లో ఎటువంటి మార్పు ఉండదని కిలోవాట్ కు 200 రూపాయలు కట్టవలెను.

**అదనపులోడ్ అంటే....**

గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహెూపకరణాల వినియోగాన్ని అంచనా వేసి...

లోడుల కిలోవాట్ లలో లెక్కిస్తారు. అ మేరకు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్ తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్మెంట్ చార్జెస్ రూ.2000 సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చెల్లించాలి అదే రెండు కిలో వాట్ కు డెవలప్మెంట్ ఛార్జెస్ రూ.4000 కట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని... గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలోవాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఏఈ లు,లైన్ మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు కాగా... ఎక్కువ వినియోగం ఉన్నవారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి... తరచూ ట్రిప్ కావడం, లో వోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50% రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ చార్జీలు ఒక కిలో వాట్ కు రూ.1000 కట్టితే సరిపోతుంది.ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు.



**పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగం :**

కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడు తో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు . ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్ లో 50% రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగిందని బాపట్ల జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. ఆంజనేయులు తెలిపారు.

# మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించే ఏర్పాట్లపై ముందస్తు చర్యలు



రాయల్ జర్నలిజం(బాపట్ల)మర్చి 05 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మహిళా దినోత్సవం ఏర్పాట్లపై అనుబంధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ముందస్తుగా క్రీడా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో వేడుకలు వైభవంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న మహిళ దినోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాల న్నారు. విభిన్న రంగాలలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న మహిళలను గుర్తించి పురస్కరించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రుణాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డి ఆర్ డి ఏ, మెప్మా పరిధిలోని పొదుపు సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలు ఆర్థిక ఎదుగుదలకు చేయూత నివ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి, అలాంటి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ఇవ్వాలన్నారు. వేడుకల కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలందరికీ తాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు



ఎస్పీ విఠలేశ్వర్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, మోడల్ అధికారి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు దాటిన చిన్నారులు, 15 సంవత్సరాలు దాటిన యువత విధిగా ఆధార్ కార్డుల నవీకరణ తప్పనిసరి

రాయల్ జర్నలిజం(బాపట్ల)మర్చి 05 : ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ బాపట్ల జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. 2011 జన గణన ఆధారంగా జిల్లాలో 17,06,858 మంది జనాభా ఉండగా, ఆధార్ కార్డులు పొందిన వారు 19, 68, 074 మంది ఉన్నారన్నారు. పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు లేనివి 29,022 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆధార్ కార్డుల నమోదులో బాపట్ల జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. బాపట్లకు 23 ఆధార్ కేంద్రాలు నూతనంగా మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెంటనే అమల్లోకి వస్తాయన్నారు. ఐదేళ్లు దాటిన చిన్నారులు, 15 సంవత్సరాలు దాటిన యువత విధిగా ఆధార్ కార్డుల నవీకరణ చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 58,260 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సమీపంలోని సచివాలయా లకు వెళ్లి చిన్నారుల ఆధార్ కార్డుల నవీకరణ చేపించాలన్నారు. 15 ఏళ్లు దాటిన యువతీ, యువకులు జిల్లాలో 91 వేల 525 మంది ఉన్నారన్నారు. వీరందరికీ ఆయా కళాశాలలోనే ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తప్పనిసరిగా



ఆధార్ నవీకరణ చేపించుకోవాల్సిన వారు జిల్లాలో 1,49,785 మంది ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ నవీకరణ ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయాలలోని సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలన్నారు. ఆధార్ నమోదు కొరకు పుట్టిన తేది ధ్రువీకరణ పత్రాలు నకిలీవి వస్తున్నాయని, వాటిని తక్షణమే నియంత్రించాలన్నారు. అలాగే ఎస్ ఎస్ సి మార్కుల ఆధారంగా పుట్టిన తేది మార్పు కోరుతూ ఒకే వ్యక్తి రెండు ధ్రువీకరణ పత్రాలతో నమోదు చేయించుకుంటున్న విషయాలపై ఆయన చర్చించారు. నివాస ధ్రువీకరణ పత్రాలు ఆన్ లైన్ లోనే జారీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఇప్పించాలని నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయని తెలిపారు. ఎస్టీలకు ఆధార్ నమోదు కాగా కార్డులు రాకపోవడంపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 162 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అన్నింటిలో ఆధార్ నమోదు కిట్లు ఉన్నాయన్నారు. 74 కేంద్రాలు సచివాలయాల పరిధిలోనే ఉండగా, 12 బ్యాంకుల పరిధిలో, సి ఎస్ సి పరిధిలో మరో 12, తపాల శాఖలో 3, బిఎస్ఎన్ఎల్ పరిధిలో 3, మిగిలినవి వైద్యశాఖ అనుబంధంగా పనిచేస్తున్నాయని వివరించారు. గడిచిన 30 రోజులలో జిల్లా పరిధిలో 34,265 ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. వేమూరు, చుండూరు, యద్దనపూడి మండలాలలో నిర్వహించే ఆధార్ కేంద్రాలలో సిబ్బందిని నియమించాలని కలెక్టర్ చెప్పారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉదయ్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ కె దామోదర్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇంచార్జ్ విజయలక్ష్మి, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ బాబు, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఏలూరు, మార్చి, 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8 న ప్రకాశం జిల్లా మార్కాపురంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్యుల చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ముందస్తు ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా "లక్ పతి దీదీస్" అనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు వంద మంది మహిళా ఎంట్రప్రెన్యూర్లను ముఖ్య మంత్రి సత్కరించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద చేనేత మహిళా కళాకారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దాదాపు 1300 మంది అర్హులైన మహిళలకు రూ.1,300 కోట్ల మేర రుణాలను అందచేయనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో ఆరోజు, పార్లమెంట్ సభ్యులను స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హాజరయ్యారు.

# ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్

కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 5 : కాకినాడ జిల్లా పెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్స్ డా ప్రత్యూష, డా సురేఖ మరియు సూపర్వైజర్ శారదమ్మ వేదింపులు భరించలేక పెదపూడి -1 %ఎఔజ% నందు విధులు నిర్వహిస్తున్న పాలపర్తి సునీత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు పోలీస్ లు ,తోటి సిబ్బంది సహాయంతో సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో ఆమెను రక్షించారు వివరాల్లోకి వెళితే ఈ రోజు ఉదయం డ్యూటీ కి వచ్చిన %జఱూ% సునీత తన విధి నిర్వహణలో గత రెండు సంవత్సరాల నుండి తనకు సంబంధం లేని విషయాల్లో తనని కావాలని వైద్య అధికారులు అందరి ముందు హేళన చేస్తూ, అవమానిస్తూ కించపరుస్తున్నారు అని తన మరణానికి కారణం వైద్య అధికారులు సూపర్వైజర్ వారు అని లేక రాసి ఆ లేక తోటి ఉద్యోగులకు వాట్సాప్ ద్వారా షేర్ చేసి %ఎఔజ% విడిచి వెళ్లిపోయారు విషయం తెలుసుకున్న %జఱూ% ూాంంశీషఱఫ్ఱశీఅ% నాయకులు తక్షణమే %ణవీఱూ% గారికి సమాచారం అందించి ఆమెను వెతకడం ప్రారంభించారు ఈ క్రమంలో సునీత గారు %జఱూ% ....లు ఎంత ఇబ్బంది పడుతున్నారో హెల్త్ మినిస్టర్



గారికి తెలియజేయాలి అని ఒక ఆడియో ను యూనియన్ నాయకులకి పంపగా యూనియన్ నాయకులు %ణ×ూ% ప్రభాకర్ గారు పోలీసు వారి సహకారంతో హుటాహుటిన అమే %జూష్ట్రశీఅవ ంఱఅస్త్రఱుశ్రీ% ట్రేస్ చేసి సామర్లకోట రైల్వే స్టేషన్ లో ఉంది అని గుర్తించి అక్కడకి చేరుకొని తనని కాపాడారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది %జఱూ% లు లైంగికంగా, మానసికంగా వేధింపులకు గురి అవుతున్నారు అని %జఱూ% కేడర్ ప్రారంభం అయినప్పటి నుండి ఈలాంటి వేధింపులు తట్టుకోలేక వందల మంది లు ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు ఇంకా చాలా మంది లు ఈ ఉద్యోగాల మీద కుటుంబాలు ఆధారపడి ఉన్నదున వేధింపులు భరిస్తూ చేస్తూ బ్రతుకుతున్నారు అని దీని అంతటికీ కారణం ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు సరైన మార్గదర్శకాలు ఇవ్వకపోవడం మరియు లకు వర్క్, ఆషా, మరియు మెడికల్ ఆఫీసర్ వర్క్ అని తేడా లేకుండా ఏ వర్క్ పెండింగ్ ఉన్న నే చెయ్యాలి అని అధికారులు వత్తిడి చేస్తూ మీరు కాంట్రాక్ట్ ఉద్యోగులు చచ్చినట్టు చెయ్యాల్సిందే అని బేధిరింపులకు గురిచెయ్యడమే అని ప్రభుత్వం ఇకనైనా చొరవ తీసుకొని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ న్యాయమైన సమస్యలు అన్ని పరిష్కరించి పని చేసే చోట ఒక ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. నాకు తగు న్యాయం చేయాలని పత్రికాపూర్వకంగా మాట్లాడుతూ కోరారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 5 : జిల్లాలో సింగిల్ డెస్క్ విధానం కింద పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు, ఎంఎస్ఎంఈ సర్వే, పీఎం విశ్వకర్మ యోజన, క్లస్టర్ డెవలప్మెంట్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్..పరిశ్రమలు, ఫ్యాక్టర్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులు సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 36 ధరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 29 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, 7 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న ధరఖాస్తులన్నిటిపై నిర్దిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ , పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 46 యూనిట్లకు మొత్తం రూ.4 కోట్ల 88 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా జిల్లాలో అర్హత కలిగిన క్లస్టర్ లు త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ది, రాయితీల వివరాలు, జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలతో రూపొందించిన బ్రోచర్ ను జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డి.రాధాకృష్ణ, రవాణా శాఖా అధికారి జివి.శివ ప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ. రమణా రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ ఇన్చార్జి డీడీ జి. శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది సూరేశ్, విజయ్ కుమార్, సందీప్, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజాకు అభినందనలు తెలిపిన ఏపీ జేఏసీ



అమరావతి : ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత అఖండ మెజారిటీతో కృష్ణా - గుంటూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ గా విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గుంటూరులోని వారి స్వగృహంలో బొప్పరాజు నాయకత్వం లోని ఏపీ జేఏసీ అమరావతి పారె లక్ష్మి పొన్నూరు విజయలక్ష్మి నాయకత్వం లోని ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర నాయకత్వాలు వివిధ శాఖాపరమైన సంఘాలతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి ప్రధాన కారణం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంచితనం, వారికి ఉన్న అపార అనుభవం అని,గతంలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రివర్యులుగా పని చేసిన అనుభవంతో తప్పకుండ ఉద్యోగులకు అండగా నిలబడతారనే గొప్ప నమ్మకంతో కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఉద్యోగులు వారికి ఇంతటి విజయాన్ని చేకూర్చటంలో భాగస్వామ్యం అయ్యారని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందుకు ప్రతిగాఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఇలాంటి ఘనమైన విజయాన్ని అందించిన ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఉద్యోగులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగులు తనపై పెట్టుకున్న అపారమైన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తప్పక సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని వారు ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వాలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కోశాధికారి కనపర్తి సంగీతరావు,ఆర్గనైసింగ్ సెక్రటరీ బి.కిషోర్,రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు,ఏపీ క్లాస్ 4ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, మహిళా విభాగం ఛైర్పర్సన్ పారె లక్ష్మి,ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, అసోసియేట్ ఛైర్పర్సన్ సైకం శివ కుమారి రెడ్డి, కోశాధికారి జి.సాయి లక్ష్మి,రాష్ట్ర సెక్రటరీ రాచకొండ వెంకమ్మ, ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనుపమ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అరలయ్య, కోశాధికారి జి.జ్యోతి, మునిసిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.నాగేశ్వరరావు,ఏపీ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు,ఏపీ జేఏసీ అమరావతి ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల నాయకత్వం గుంటూరు జిల్లా అధ్యక్షులు పి.కిరణ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలుభువనేశ్వరి,బాపట్ల జిల్లా అధ్యక్షులు సి.హెచ్.సురేష్ బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజని,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ, ఏపీ ఆర్ఎస్ ఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్యాంనాధ్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయ ప్రసాద్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నాయకులు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బొండా సిద్దార్ధ అద్వర్యంలో వృద్ధాశ్రమం లో వృద్దులకు అన్నప్రసాద వితరణ



(రాయల్ జర్నలిజం)మార్చి , 5 : సెంట్రల్ నియోజకవర్గం లోని 60వ డివిజన్ వాంబే కాలనీ అమ్మ ప్రేమ ఆదరణ వృద్ధాశ్రమం నందు సాయి క్లినిక్ మబ్బు సురేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధుల మధ్య కేక్ కటింగ్ చేసి



వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర తనయులు బొండా సిద్ధార్థ పాల్గొనడం జరిగినది.. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ గారు



మాట్లాడుతూ :-మబ్బు సురేష్ బాబు గురు నానక్ కాలనీ సాయి క్లినిక్ నందు ఎన్నో సేవలను అందిస్తున్నారని, మీరు తమ కుటుంబానికి సన్నిహితంగా ఉంటున్నారని, ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎంతోమంది వృద్ధులకు ఆకలి తీర్చే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషించదగ్గ అంశం అని.. వృద్ధాశ్రమం లో వృద్ధుల మధ్య కేక్ కటింగ్ చేసి వృద్ధులతో ఆప్యాయత అనురాగ బంధుత్వాలకు దూరంగా వృద్ధాశ్రమం లో ఉంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వృద్ధుల మధ్య బొండా సిద్దార్థ గారు కాసేపు సమయాన్ని గడుపడం చాలా సంతోషాన్ని అందించింది అని వారికీ ఎటువంటి అవసరం అయినా సెంట్రల్ నియోజకవర్గం బొండా ఉమ అని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో :- కంచి ధనశేఖర్, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, మల్లేశ్వరరావు, మైనంపాటి సుబ్బలక్ష్మి, కోటి,బుగత శ్రీరాములు, కంచేటి

# 34 మంది ఎంపిక



కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 5 : కాకినాడ పట్టణంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల నందు జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఫాక్స్ కాన్, ముత్తూట్ ఫైనాన్స్ ,ఎల్ జి ఐ ఎస్ , ఇసుజు మోటార్స్ సంస్థలచే నిర్వహించిన మెగా జాబ్ డ్రైవ్ విజయవంతమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డా వి.అనంతలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ డ్రైవ్ లో మొత్తం 164 మంది అభ్యర్థులు పాల్గొనగా ఫాక్స్ కాన్ నుండి 58, ముత్తూట్ ఫైనాన్స్ నుండి 14, లక్ష్మి గ్లోబల్ ఐ.టి సొల్యూషన్స్ నుండి 10, ఇసుజు మోటార్స్ నుండి 03, మొత్తం 84 మంది ప్లేస్మెంట్లు పొందారని జేకేసీ కో ఆర్డినేటర్ డా పి.సంజోత తెలిపారు. ఎంపికైన వారందర్నీ ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపల్ డా. ఎం సువర్చల, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఎం.వసంత లక్ష్మి, ఫుల్ టైమ్ మెంటార్ వెంకటరమణ, వి.శ్రీనివాసరావు కామర్స్ లెక్చరర్ కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఏపీలో నాలుగు లైన్లతో కొత్త నేషనల్ హైవే.. ఈ రూట్‌లోనే, రూ.850.14 కోట్లతో టెండర్లు

అమరావతి : ఏపీలో మరో నేషనల్ హైవేకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయి. గతంలో టెండర్లను రద్దు చేసి తాజాగా మళ్లీ టెండర్లను ఖరారు చేశారు. ఈ మేరకు త్వరలోనే పనులు ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి. పులివెందులకు చెందిన కంపెనీ ఈ టెండర్లను దక్కించుకుంది. జాతీయ రహదారి -716ని 56 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. ఈ నేషనల్ హైవేకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో నేషనల్ హైవేకు సంబంధించి లైన్ క్లియర్ అయ్యింది. కడప జిల్లా పులివెందుల జాతీయ రహదారి నిర్మాణ పనుల టెండర్లు ఖరారయ్యాయి. గతంలో టెండర్లపై ఆరోపణలు రావడంతో పాటుగా కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేంద్రం జోక్యం చేసుకుని విజిలెన్స్ విచారణ చేసింది. గతంలో టెండర్‌ను రద్దు చేసి తాజాగా పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల మేరకు రూ.850.14 కోట్ల అంచనాతో మళ్లీ టెండర్లు పిలిచారు. మొత్తం 16 సంస్థలు ఈ టెండర్ల కోసం పోటీపడితే పులివెందులకు చెందిన కంపెనీ అంచనా కంటే 43.02 శాతం తక్కువతో బిడ్ దక్కించుకుని ఎల్-1గా నిలిచింది. ఈ టెండర్లుకు సంబంధించి అంచనా మొత్తం రూ.850.14 కోట్లు కాగా.. రూ.484.37 కోట్లతో పనులు చేయడానికి ముందుకొచ్చింది.రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు జాతీయ రహదారి -716ని 56 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో టెండర్లు పిలిచారు. ఈ మేరకు గతంలో టెండర్లపై ఫిర్యాదులు రావడంతో వాటిని రద్దు చేశారు. 2022 జులైలో మోర్ టెండర్లు పిలిచింది. 2022



సెప్టెంబరు 23 వరకు టెండర్ల స్వీకరించగా.. టెండర్‌లో రూ.200 కోట్లు అంచనాలు పెంచారు. 2023 జనవరి వరకు బిడ్లను మోర్త్ తెరవలేదు. ఆ తర్వాత పరిణామాలతో టెండర్లను రద్దు చేశారు. కేంద్ర ప్రభుత్వ జోక్యంతో విచారణ చేపట్టిన తర్వాత మళ్లీ తాజాగా టెండర్లను ఖరారు చేశారు.గతంలో తాడిపత్రి- మద్దునూరు మధ్య 51 కి.మీ విస్తరణకు రూ.594 కోట్లతో టెండర్లను అంచనా కంటే 28.55 శాతం తక్కువతో బిడ్ ఓ సంస్థ దక్కించుకుంది. పులివెందుల హైవే పనులు అంచనా కంటే 2 నుంచి 3 శాతం తక్కువకు దక్కించుకోవాలని చూశారనే ఆరోపణలు వచ్చాయి. కేంద్రం జోక్యంతో విచారణ చేయడంతో ఆ టెండర్లు నిలిచిపోయాయి.. తాజాగా మరోసారి టెండర్లను పిలిచి ఖరారు చేశారు. టెండర్లు ఖరారు కావడంతో పులివెందుల జాతీయ రహదారి పనుల్ని వేగవంతం చేయనున్నారు.

## అకౌంట్‌లో వచ్చిపడ్డ డబ్బు, ఎవరేశారో తెలియదు.. చివర్లో ఊహించని ట్విస్ట్!



నంద్యాల: నంద్యాలలో ఓ రైతుకు అకౌంట్‌లో డబ్బులు పడాల్సి ఉంది. ఆయన చాలా నెలలుగా ఆ డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బులు జమ కాకపోవడంతో వెళ్లి కలెక్టరేట్‌లో అధికారుల్ని అడిగారు. రెండో విడతలో డబ్బులు జమ అవుతాయని వారు చెప్పారు. ఆ రైతు రెండో విడతలో డబ్బులు పడతాయని ఎదురు చూస్తున్నారు.. ఇంతలో ఊహించని ట్విస్ట్ ఎదురైంది.. అసలు సంగతి ఏంటని ఆరా తీస్తే..నంద్యాలలో ఒక విచిత్రమైన ఘటన జరిగింది. హైవే కోసం భూమిని ఇవ్వగా.. పరిహారం డబ్బుల కోసం ఎదురు చూస్తున్న రైతుకు ఊహించని పరిస్థితి ఎదురైంది. అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని చూస్తుంటే.. ఇంతలో ట్విస్ట్ ఎదురైంది. ఏం జరిగిందని ఆరా తీస్తే అసలు సంగతి తెలిసిందే. జాతీయ రహదారి 167కే కల్వకుర్తి-జమ్మలమడుగు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అధికారులు భూమిని సేకరించారు.. ఈ మేరకు రైతులకు పరిహారం చెల్లిస్తున్నారు. డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తున్నారు.ఈ హైవే కోసం 'కొత్తపల్లి మండలం గుమ్మడాపురం మజరా శింగరాజుపల్లెకు చెందిన మూగి వెంకటరమణారెడ్డి నుంచి 0.13 ఎకరాల భూమిని అధికారులు సేకరించారు'. ఈ భూమికి పరిహారం కింద రూ.47,756 పరిహారం చెల్లించాల్సి ఉంది.. ఈ మేరకు అధికారులు అవార్డు నోటీసు కూడా వెంకట రమణారెడ్డికి అందింది. 2025 జనవరి 31 నుంచి తొలి విడతగా రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో భూమికి సంబంధించిన నష్ట పరిహారం డబ్బుల్ని జమ చేస్తున్నారు. వెంకట రమణారెడ్డికి కూడా పరిహారం అందాల్సి ఉంది.ఇంతలో తనకు పరిహారం అందలేదని.. బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ కాలేదని రైతు వెంకట రమణారెడ్డి కలెక్టరేట్‌ను ఆశ్రయించారు. తన సమస్యపై భూ సేకరణ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. అయితే కలెక్టరేట్‌లో అధికారులు రెండో విడతలో డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతుందని చెప్పి పంపించారు. ఈనెల 4న శింగరాజుపల్లెకు చెందిన మారేడు ప్రమీలమ్మ భర్త యోహాను ట్విస్ట్ ఇచ్చారు.. నేరుగా రైతు వెంకటరమణారెడ్డిని కలిశారు. 'నా భార్య బ్యాంక్ అకౌంట్‌లో మీ భూమికి సంబంధించిన పరిహారం డబ్బులు జమ చేశారు' అని చెప్పారు. తాము ఆ డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్ నుంచి డ్రా చేసుకున్నట్లు యోహాను చెప్పడంతోరైతు వెంకటరమణారెడ్డి అవాక్కయ్యారు. ఈ విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు బాధిత రైతు. దీంతో డబ్బుల విషయంలో అసలు తప్పు ఎక్కడ జరిగిందో ఆరా తీసే పనిలో ఉన్నారు అధికారులు.

## కస్టమర్ నుంచి రూ.27 అదనంగా వసూలు.. ఆ ఫేమస్ హోటల్‌కు రూ.27 లక్షల జరిమానా

అమరావతి : కాకినాడ వినియోగదారులు కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. ఓ కస్టమర్ నుంచి వాటర్ బాటిల్స్‌పై అదనంగా డబ్బులు వసూలు చేసినందుకు హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌కు రూ.27లక్షల 27వేలు జరిమానా విధించింది. రూ.27 లక్షలు తెలంగాణ సీఎం సహాయ నిధికి.. ఫిర్యాదు చేసిన వ్యక్తికి రూ.25000, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ2000 చెల్లించాలని వినియోగదారుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఓ హోటల్ చేసిన చేసిన చిన్న తప్పుకు భారీ జరిమానా నెత్తిన పడింది. రూ.27 అదనంగా వసూలు చేసినందుకు ఏకంగా రూ.27 లక్షలు జరిమానా విధించింది వినియోగదారుల కమిషన్. 2023 డిసెంబరు 8న కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లికి చెందిన నున్న కుసుమ కళ్యాణ్ హైదరాబాద్ బోడుప్పల్‌లో ఉన్న ఓ హోటల్‌కు వెళ్లారు.. అక్కడ బిర్యానీలు, డ్రింకులు, మూడు మినరల్ వాటర్ బాటిల్స్ కలిపి రూ.3,083ను జొమాటో డైనింగ్ పే ద్వారా చెల్లించారు.అయితే ఆ హోటల్ యాజమాన్యం రూ.20 ఎమ్మార్పీ ఉన్న వాటర్ బాటిల్‌ను ఒక్కొక్కటి రూ.29 చొప్పున బిల్ వేసింది. మూడు బాటిల్స్‌కు రూ.60కి బదులు రూ.87 వసూలు చేయడంతో కళ్యాణ్ హోటల్స్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వాటర్ బాటిల్ ధర రూ.20 ఎమ్మార్పీ ఉంటే.. రూ.29 ఎందుకు వసూలు చేశారని అడిగారు.హోటల్ యాజమాన్యం నుంచి సరైన సమాధానం రాకపోవడంతో.. ఆ వెంటనే లాయర్ ద్వారా కళ్యాణ్ నోటీసులు పంపించారు. అయినా సరే హోటల్ యాజమాన్యం నుంచి స్పందనరాలేదు.కళ్యాణ్ వెంటనే కాకినాడ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు.. తన దగ్గర ఉన్న సాక్ష్యాలను అందించారు. ఈ మేరకు కమిషన్ ఆ సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకుని హోటల్ నిర్వాహకులు వాటర్ బాటిల్‌కు వినియోగదారుడిపై అదనంగా రూ.9 భారం వేయడంపై సీరియస్‌గా స్పందించింది. వినియోగదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేయడాన్ని తప్పుబట్టి.. బాధితుడు కళ్యాణ్‌కు హోటల్ యాజమాన్యం రూ.25వేల నష్టపరిహారం, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.2వేలు చెల్లించాలని ఆదేశించింది. అలాగే తెలంగాణ సీఎం సహా య నిధికి రూ.27లక్షల భారీ జరిమానా చెల్లించాలని కమిషన్ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు చర్చనీయాంశమైంది. మరి ఈ తీర్పుపై హోటల్ యాజమాన్యం అప్పీల్‌కు వెళుతుందా.. ఈ జరిమానా మొత్తాన్ని చెల్లిస్తుందా అన్నది కూడా చూడాలి. గతంలో కూడా ఇలాంటి తరహా తీర్పులు చాలానే వచ్చాయి.. హోటల్స్ మాత్రమే కాదు, రైళ్లు, ఆస్పత్రులు ఇతర సర్వీసులకు సంబంధించి కూడా వినియోగదారుల కమిషన్‌లో పిటిషన్లు దాఖలయ్యాయి.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు.. పేరు ఖరారు చేసిన పవన్ కళ్యాణ్..



అమరావతి : ఏపీ శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరును పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు సేవలందిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకి సమాచారం ఇచ్చారు. నామినేషన్ కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పార్టీ కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ విషయాలను ఎక్స్ ఖాతాల్లో జనసేన పార్టీ పంచుకుంది .ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబు అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాగబాబు పేరును ఖరారు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇప్పటికే సేవలందిస్తున్న నాగబాబు.. త్వరలో ఎమ్మెల్సీ నామినేషన్ దాఖలు చేయనున్నారు. లోక్ సభ సీటు అంటూ ఒకసారి.. ఎమ్మెల్సీ సీటు అంటూ మరోసారి.. కార్పొరేషన్ పదవి అంటూ రోజా వివిధ రకాలుగా వార్తలు వినిపించాయి. తాజాగా త్వరలో ఏపీలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న నాగబాబుకు ఎట్టకేలకు ఎమ్మెల్సీ సీటును కేటాయించారు. ఎప్పటి నుంచో నాగబాబుకు మంచి పదవి లభిస్తుందని జనసేన శ్రేణులు ఆశగా ఎదురుచూస్తున్నా.. అది ఆలస్యం అయ్యింది. 2019 ఎన్నికల్లో తన సోదరుడు పవన్ కళ్యాణ్ కోసం ఎన్నో త్యాగాలు చేశారు. అప్పటి నుంచి లోక్‌సభ, కార్పొరేషన్, మంత్రివర్గం వంటి పలు ఊహాగానాలు వినిపించాయి. చివరకు ఇప్పుడు ఎమ్మెల్సీ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు అధికారికంగా స్పష్టత వచ్చింది.త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి దక్కినట్లు ఖరారు కావడంతో జనసేన వర్గాల్లో ఉత్సాహం కనిపిస్తోంది. జనసేన తరపున పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి.. నామినేషన్‌కు అవసరమైన పత్రాలను సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. కూటమి ప్రభుత్వంలో జనసేనకు ఎంతో ప్రాధాన్యం ఉన్న మంత్రి పదవి లభించే అవకాశం ఉందని.. నాగబాబు కూడా మంత్రి పదవికి దారితీసే మార్గంలో ముందుకు సాగుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు ఒక సందర్భంలో నాగ బాబును కేబినెట్‌లోకి తీసుకుంటామని చెప్పిన విషయం.. ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాకుండా.. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత.. ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీ తొలగించాలి..: సీఎం స్టాలిన్



అమరావతి : బీజేపీ నేతలు చెప్పినట్లుగా నిజంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తమిళ భాషపై ప్రేమ ఉంటే.. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలని తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. నిజమైన ప్రేమను మాటల్లో చూపించడానికి బదులుగా చేతల్లో చూపించాలని కోరారు. అంతేకాని ఉత్తుత్తి మాటలు చెబుతూ ప్రజలను మభ్య పెట్టకూడదన్నారు. అలాగే హిందీకి బదులుగా తమిళాన్నే అధికార భాషగా చేసి మరిన్ని నిధులు కేటాయించమని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.దేశవ్యాప్తంగా త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి పెద్ద ఎత్తున గొడవ జరుగుతోంది. ముఖ్యంగా తమిళనాడు రాష్ట్రానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. రోజుకో మాటతో తమిళనాడు సీఎం బీజేపీ ప్రభుత్వాన్ని కడిగి పారేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. ముఖ్యంగా బీజేపీ నేతలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీకి నిజంగానే తమిళ భాషపై ప్రేమ ఉంటే.. దాన్ని మాటల్లో చెప్పడానికి బదులుగా చేతల్లో చూపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీ భాషను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆపూర్తి వివరాలు మీకోసం.దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అందరూ హిందీ, ఇంగ్లీషుతో పాటు ఓ స్థానిక భాషను కూడా నేర్చుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని చెప్పగా.. తమిళనాడు ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటోంది. తాము ఈ త్రిభాషా విధానాన్ని అస్సలే అమలు చేయమంటూనే.. హిందీ నేర్చుకోమని బలంవంతం చేయొద్దని కోరుతోంది. మరోవైపు బీజేపీ సర్కారు పిల్లలు అన్ని భాషలు నేర్చుకుంటే మంచిదని.. కాబట్టి కచ్చితంగా హిందీ నేర్చుకోవాలని వివరిస్తోంది.ఈక్రమంలోనే తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బీజేపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని షాకింగ్ కామెంట్లు చేస్తున్నారు. హిందీ భాష 25 ప్రాంతీయ భాషలను మింగేసిందని ఇటీవలే చెప్పిన ఆయన.. రెండ్రోజుల క్రితమే ఉత్తరాధిలో మూడో భాష ఏందంటూ కేంద్రాన్ని ప్రశ్నించారు. అయితే తాజాగా మరోసారి సోషల్ మీడియా వేదికగా బీజేపీ సర్కారుకు ప్రశ్నలు సంధించారు. బీజేపీ నేతలు చెబుతున్నట్లుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజంగానే తమిళ భాషపై అంత ప్రేమ ఉంటే.. దాన్ని ఆయన చేతల్లో చూపించాలని వివరించారు.పార్లమెంట్‌లో సెంగోల్‌ను ఏర్పాటు చేయడం కంటే.. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుందని సూచించారు. అంతేకాకుండా హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా గుర్తించి.. మరిన్ని నిధులు కేటాయించాలని సీఎం ఎంకే స్టాలిన్ వెల్లడించారు. అంతటితో ఆగకుండా కేంద్ర బడ్జెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదని.. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలని కోరారు.రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపాలని.. దానికి బదులుగా తమిళ పేర్లు పెట్టమని చెప్పారు. తమిళ భాషపై ప్రేమను మాటల్లో చూపించడం కంటే కూడా.. ఇలా తాను చెప్పినట్లుగా చేసి చేతల్లో చూపిస్తే చాలా బాగుంటుందని సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన ఎక్స్ వేదికగా చేసిన ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు బంపరాఫర్.. రోజూ గంటసేపు ఎంజాయ్ పండగో

అమరావతి : ఏపీ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు బంపరాఫర్ ఇచ్చింది. ప్రతి రోజూ యాక్టివ్ ఆంధ్ర పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ఈ మేరకు స్కూల్ విద్యార్థులకు ప్రతి రోజూ గంటసేపు ఆటలు ఆడుకునేందుకు సమయం కేటాయిస్తారు. ఆటలతో మానసిక వికాసం వంటి ఎన్నో లాభాలు ఉన్నాయని భావిస్తున్నారు. ముందుగా మంగళగిరి నియోజకరవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఆ తర్వాత ఫలితాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థులకు బంపరాఫర్ ప్రకటించింది. క్రీడల్లో కూడా విద్యార్థులు సత్తా చాటేలా విద్యాశాఖ ఫోకస్ పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు 'యాక్టివ్ ఆంధ్ర' పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని అమలు చేయబోతోంది. ప్రతి రోజూ ఓ గంటసేపు ఆటలు ఆడితే విద్యార్థుల మానసిక వికాసంతోపాటు గెలుపోటములను సమానంగా తీసుకునేందుకు స్ఫూర్తి కూడా అలవాటు అవుతుందంటున్నారు. క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చెబుతున్నారు.ఈ యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమం కోసం ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్లలో అమలు చేసిన నమూనాపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముందు ఈ యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని వేసవి సెలవుల వరకు ప్రయోగాత్మకంగా మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు స్కూల్‌లో అమలు చేయనున్నారు. అనంతరం విడతల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేశారు. ప్రతి రోజూ గంటసేపు క్రీడలకు కేటాయించేలా ప్లాన్ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో విద్యార్థులను 5 ఏళ్ల నుంచి 8, 9 ఏళ్ల నుంచి 14, 15 ఏళ్ల నుంచి 19 ఏళ్లుగా విభజిస్తారు. వీరికి ఆసక్తి ఉన్న ఆటలను రోజుకో గంట చొప్పున ఆడించేలా యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్లాన్ చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడల కోసం అవసరమైన కోర్టుల్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. రన్నింగ్, ఇతర ఆటల



కోసం ట్రాక్‌లు కూడా నిర్మించే విద్యాశాఖ ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో పీఈటీలకు ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తారు. ముందు ప్రయోగాత్మాకంగా చేపట్టి.. వచ్చే ఫలితాలను పరిశీలిస్తారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని భావిస్తున్నారు.నాలుగైదు స్కూళ్లకు కలిపి ఒక స్పోర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. స్కూళ్లలో రాణించిన వారిని ఈ కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలకు పంపి శిక్షణ అందిస్తారు. స్కూళ్లలో చిన్నప్పటి నుంచే ప్రోత్సహిస్తే క్రీడల్లో రాణించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు అధికారులు. వీరికి పదేళ్ల పాటు శిక్షణ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయాలని ఆలోచన చేస్తున్నారు. ముందుగా ప్రాథమిక స్థాయిలో క్రీడల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తారు. చదువుతో పాటుగా వారికి ఇష్టం ఉన్న గేమ్స్‌లో ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తారు. దీనికి తగిన విధంగా స్కూల్స్‌లో స్పోర్ట్స్‌కు సంబంధించి ప్రణాళికల్ని రూపొందిస్తారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ 'స్వీక్వోయియా ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ టెక్నాలజీ' సంస్థతో కలిసి యాక్టివ్ ఆ: ముందుకు నడుస్తోంది.

## ఏపీలో మహిళలకు ఫ్రీగా కుట్టు మిషన్‌లు.. అది కూడా ప్రభుత్వమే ఉచితంగా, మరో శుభవార్త

అమరావతి : ఏపీ ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గాలకు చెందిన లక్షమందికి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ప్రకాశం జిల్లా మార్కపురంలో జరిగే కార్యక్రమంలో ఈ పథకాన్ని ప్రారంభించనుంది ప్రభుత్వం. ఈ మేరకు ఏపీ మంత్రులు వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా దినోత్సవం కానుక అందించేందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీకి సంబంధించి మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవితలు వివరాలు వెల్లడించారు. మహిళా దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై మంత్రులు సచివాలయంలో సమీక్షించారు.ఈ నెల 8న ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలోనే సీఎం చేతులు మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మందికిపైగా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, సవిత, అనిత తెలిపారు. కుట్టు మిషన్లు మాత్రమే కాదు అదే రోజు మహిళల భద్రతకు రూపొందించిన శక్తి యాప్‌ను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్‌పై కూడా ప్రభుత్వం మహిళలకు శిక్షణ అందిస్తుంది.. మహిళల అభ్యున్నతి కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా స్వయం ఉపాధి కింద ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి అందించనున్నారు.ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1.02 లక్షల మంది మహిళలకు టైలరింగ్ ఉచితంగా శిక్షణతోపాటు కుట్టు మిషన్లను అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య, ఇతర ఈబీసీ వర్గాలకు చెందిన మహిళల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ నెల 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ శిక్షణ ప్రారంభించనుంది ప్రభుత్వం.ఈ పథకం లబ్ధిదారుల వీలును బట్టి 45 రోజుల నుంచి 90 రోజులపాటు టైలరింగ్‌లో శిక్షణ ఉంటుంది. 'తొలి విడతగా 46,044 మంది బీసీలకు, 56,788 మంది ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టుమిషన్లు అందిస్తాము.. ఇందుకోసం ప్రభుత్వం రూ.255 కోట్లు వెచ్చిస్తోంది' అన్నారు మంత్రి సవిత.

## ఏపీలో వారందరికి తీపికబురు.. నెలకు రూ.4వేలు చొప్పున కొత్తగా పింఛన్లు ఇస్తారు

అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులకు అందిస్తోంది. వృద్ధులు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ అందిస్తోంది. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధిపడేవారికి కూడా పింఛన్ ఇస్తున్నారు. తాజాగా కొత్త పింఛన్ల అంశంపై అసెంబ్లీలో మంత్రి కీలక ప్రకటన చేశారు. హెచ్‌ఐవీ బాధితుల నుంచి పింఛన్ కోసం 34,556 దరఖాస్తులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇప్పటికే హెచ్‌ఐవీతో ఉన్న వారిలో 42,845 మందికి పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌కు సంబంధించి వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో 34,556 మంది హెచ్‌ఐవీ బాధితుల నుంచి పింఛన్ కోసం 34,556 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం హెచ్‌ఐవీతో ఉన్న వారిలో 42,845 మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి సత్యకుమార్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సత్యకుమార్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో హెచ్‌ఐవీ కేసులు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని.. 2.25 లక్షల మంది హెచ్‌ఐవీ బాధితులకు 59 ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా మందులు అందుతున్నాయని కూడా తెలిపారు.గత ప్రభుత్వంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు అటకెక్కించారన్నారు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్. కూటమి ప్రభుత్వం వచ్చాక బకాయిలు రూ.9,371 కోట్లు చెల్లించి, 74 పథకాలను పునరుద్ధరించిన విషయాన్ని గుర్తు చేశారు. 'అమరావతిలో రైతులు ఇచ్చిన భూముల విలువ రూ.2 లక్షల కోట్లు. దాన్ని సద్వినియోగం చేసుకోకుండా, ఆ గ్రోత్ ఇంజిన్‌ను జగన్ ఆపేశారు. దీనివల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ కుదేలైంది. అలాంటి రాష్ట్రానికి 8 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రాణం పోసింది' అన్నారు.మరోవైపు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుచేయడంలో తప్పులేదని.. ఆ అప్పును ఆదాయం వచ్చేలా ఖర్చుచేయాలని అభిప్రాయపడ్డారు. '1995-96లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఆర్థికమంత్రిగా చంద్రబాబు ప్రవేశపెట్టిన బడ్జెట్ విలువ రూ.3,195 కోట్లే. అందులో ప్రస్తుత మన ఏపీకి రూ.2వేల కోట్లు ఉంటుంది. ఇప్పటికి మూడు దశాబ్దాల్లో ఆ బడ్జెట్ విలువ 150 రెట్లు పెరిగింది. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే.. రూ.20-25 వేల కోట్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందనే అంచనా ఉంది. 2014-15లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం ప్రకటిం చింది. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో పోలవరానికి రూ.6,700 కోట్లు ఎందుకు చూపారో అర్థం కాలేదు. ప్రతిపక్షం లేకుండా ఇలాంటి సభ జరిగితే.. అధికారపక్షంపై మరింత బాధ్యత ఉంటుంది' అన్నారు సుజనా చౌదరి.

## ఏపీలో మహిళల కోసం అద్భుతమైన అవకాశం.. డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే చాలు




అమరావతి : ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేసింది.. రాష్ట్రవ్యాప్తంగా మహిళ రైడర్లను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ర్యాపిడోతో కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది. డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నవారికి ఈ బైక్‌లు, ఆటోలను కేటాయించనున్నారు. ముందుగా పలు ముఖ్యమైన నగరాల్లో ఈ సేవల్ని అందుబాటులోకి తీసుకున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి సంస్థలు తమ సేవల్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రైడర్లలో ఎక్కువమంది పురుషులే ఉంటున్నారు.. దీంతో మహిళలకు కాస్త ఇబ్బందిగా మారింది. దీంతో ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది.. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో మహిళా రైడర్ల త్వరలో సేవలు అందించనున్నారు. మహిళలు అవసరాలు, భద్రత కోసం మహిళా రైడర్లను అందుబాటులోకి తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది.ఈ మేరకు స్వయం సహాయ సంఘాల సభ్యుల్లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నారికి మంచి అవకాశం కల్పిస్తోంది. వీరికి ఈ-బైక్‌లు, ఈ-ఆటోలను ప్రభుత్వం సమకూర్చి ర్యాపిడోతో అనుసంధానం చేసేలా ఒప్పందం చేసుకున్నారు. ముందుగా ఈ వాహనాలను విశాఖపట్నం, విజయవాడల్లో 400 చొప్పున అందించనున్నారు. వీటిలో ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు ఇస్తారు. మరో 200 వాహనాలను కాకినాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు నగరాల్లో అందిస్తారు. ఈ వాహనాలను ముద్ర, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా రుణాలు అందించి కొనుగోలు చేయిస్తారు.అంతేకాదు ప్రభుత్వం మరో మంచి అవకాశం కూడా కల్పించింది. 'ర్యాపిడో సంస్థతో చేసుకుంటున్న ఒప్పందం ప్రకారం మొదటి మూడు నెలలూ వాహనాలు నడిపేవారు ఆ సంస్థకు ప్లాట్‌ఫాం ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఆ తర్వాతి నుంచి నెలకు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలి' అంటున్నారు. అలాగే ఒక్కో వాహనానికి నెలకు 300 బుకింగ్‌లు ర్యాపిడో సంస్థ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ సరికొత్త కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**విచారణకు హాజరైన శాంతి**

ఇదిలా ఉంటే.. దేవాదాయశాఖలో సహాయ కమిషనర్ హోదాలో పని చేసి సస్పెన్షన్‌లో ఉన్న కె.శాంతి విచారణకు హాజరయ్యారు. విశాఖపట్నం పాత నగరంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఈవో శోభారాణిని విచారణ అధికారిగా దేవాదాయశాఖ కమిషనర్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు శాంతి విచారణకు హాజరయ్యారు.. తనపై నమోదైన అభియోగాలకు సంబంధించి కొన్ని వివరాలు ప్రస్తుతం తన దగ్గర లేవన్నారు. వాటిని సేకరించిన తర్వాత పూర్తిస్థాయిలో వివరణ ఇస్తానని ఆమె తెలిపారు. అప్పటి వరకు విచారణ వాయిదా వేయాలని కోరినట్లు తెలుస్తోంది.. అందుకే విచారణ వాయిదా వేశారని చెబుతున్నారు. శాంతి పలు జిల్లాల్లో ఏసీగా పని చేసిన సమయంలో వివిధ ఆలయాలకు చెందిన ఆస్తులను నిబంధనలకు విరుద్ధంగా లీజ్‌కు ఇచ్చారనే ఆరోపణతో పాటు వివిధ అభియోగాలతో సస్పెండ్ అయ్యారు.

**కేంద్ర సర్వీస్‌కు పవనమూర్తి**

మరోవైపు ఆప్కో మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.పవనమూర్తి తిరిగి కేంద్ర సర్వీసుకు వెళ్లనున్నారు. డిప్యుటేషన్‌పై రాష్ట్రంలో పని చేస్తున్న ఆయనను తిరిగి వెనక్కి పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆప్కో ఎండీ స్థానం నుంచి 1995 బ్యాచ్‌కు చెందిన ఐటీఎస్ అధికారి పవనమూర్తిని వెంటనే రిలీవ్ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఇటు పోలవరం ప్రాజెక్టుపై విదేశీ నిపుణుల బృందంతో ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ జరగనుంది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి సంబంధించి బంకమట్టి ఉన్న 500 మీటర్ల ప్రాంతంలో ఎలా ముందుకు సాగాలన్న అంశాన్ని తేల్చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

## డిగ్రీలు, పీజీలు చేసినా ఓటేసుడు రాలే... ఇది మన విద్యా వ్యవస్థ తీరు..!



హైదరాబాద్: ఎంత చదువుకొని ఏం లాభం చాలా మందికి ఓటేసుడు కూడా వస్తలేదు. డిగ్రీలు, పీజీలు చేసినా.. టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించినా.. ప్రాథమిక హక్కులో భాగమైన ఓటేయటం మాత్రం తెలవట్లేదు. ఇటీవల తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో గ్రాడ్యుయేట్లు, టీచర్లు ఓటు హక్కు వినియోగించుకోగా.. భారీగా చెల్లని ఓట్లు బయటపడ్డాయి. చాలా మంది ఓటేయటం రాకపోవటంతో వాటిని ఇన్ వ్యాలిడ్ ఓట్లుగా పరిగణించారు.తెలంగాణలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గత నెల 27న పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు వరంగల్-ఖమ్మం- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరిగింది. మార్చి 3న కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా.. వరంగల్-ఖమ్మం- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. ఇక కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు. ప్రస్తుతం ఇదే గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మ్నెదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బీజేపీ అభర్థి అంజిరెడ్డి 5 వేల పైచిలుకు లీడ్‌లో ఉండగా.. ఫలితం తేలకపోటవంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తున్నారు.అయితే ఈ మూడు స్థానాలకు జరిగిన పోలింగ్‌లో గ్రాడ్యుయేట్లు, టీచర్లు మాత్రమే ఓటర్లుగా ఉండి ఓటేశారు. అయితే వారిలో చాలా మందికి ఓటేయం రాలేదు. ప్రస్తుతం కౌటింగ్ జరగుతుండగా.. భారీగా చెల్లని ఓట్లు బయటపడుతున్నాయి. డిగ్రీలు, పీజీలు చేసినా.. టీచర్లుగా కొనసాగుతున్నా వారికి ఓటేయటం మాత్రం రాలేదు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ స్థానంలో సుమారు 28 వేల ఓట్లు, టీచర్ స్థానంలో 871 ఓట్లు చెల్లకుండాపోయాయి. వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీలోనూ 499 ఓట్లు చెల్లకుండా పోయాయి. తాము ఓటేయదల్చుకున్న అభ్యర్థుల ఎదురుగా ఉన్న బాక్స్‌లో 1,2, 3, 4, 5 లాంటి అంకెలకు బదులు టిక్ మార్కులు పెట్టడం, సర్కిల్స్ గీయడం, అభ్యర్థుల పేర్లు రాయడం, సిగ్నేచర్ చేయడం, ఓకే అని రాయటం, రకరకాల కామెంట్స్ రాయటం వంటి చర్యలతో ఓట్లు చెల్లకుండా పోయాయి. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ స్థానంలో మ్నెత్తం పోలైన ఓట్లలో చెల్లని ఓట్ల సంఖ్య 11 శాతానికి పైగానే ఉంది.గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలనే దానిపై ముందస్తుగా ప్రచారం చేసినా.. చాలా మందికి ఓటేయటం రాలేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఓటేసింది నిరక్షరాసులో, వృద్ధులో కాదు. చదువుకున్న యువకులు, ఉన్నత విద్యావంతులు, ఉద్యోగాలు చేసే టీచర్లు. అలాంటిది వీరికి ఓటేయటం రాకపోవటంపై కొందరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చదువుకున్న వారికంటే.. వారెవరో నయం అన్నట్లుగా వీరి తీరు ఉందని విమర్శలు చేస్తున్నారు. కొందరైతే మన విద్యా వ్యవస్థను తప్పుబడుతున్నారు. మన డిగ్రీలు, పీజీలు కాగితాలకే పరిమితమనే విషయం ఈ ఎన్నికల ద్వారా మరోసారి స్పష్టమైందని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. పల్లెటూళ్లలో ఎలాంటి చదువు లేకున్నా.. వృద్ధులు కూడా చాలా జాగ్రత్తగా ఓటేస్తారని.. బాగా చదువుకున్న విద్యావంతుల కు ఓటేయం రాకపోవటం నిజంగా సిగ్గుచేటని అంటున్నారు.

# 286 Lions, 456 Leopards Died In 2 Years, Informs Forest Minister In Assembly

At least 286 lions, among them 143 cubs, died in Gujarat over the last two years, and 58 of these fatalities were due to unnatural causes, state Forest Minister Mulubhai Bera informed the legislative assembly on Tuesday.Responding to a query by senior Congress MLA Shailesh Parmar during Question Hour, Bera said 456 leopards, including 140 cubs, also died in two years -- 2023 and 2024 -- in the state.Of the 286 lion deaths, 121 were reported in 2023 and 165 in 2024, he said.Gujarat is the world's last abode of Asiatic lions. As per the last census conducted in June 2020, the state is home to 674 Asiatic lions, mainly the Gir Wildlife Sanctuary.In case of leopards, 225 died in 2023 and 231 in 2024, the minister said in a written reply in the assembly during the ongoing budget session.While 228 lions succumbed to natural causes, 58 fatalities were due to unnatural causes such as the big cats getting hit by vehicles or drowning in open wells, he said.Among leopards, 303 deaths were due to natural causes and 153 fatalities were attributed to unnatural reasons, Bera said.The state government has taken various steps to prevent unnatural deaths of big cats such as appointment of veterinary doctors and introduction of an ambulance service for timely intervention and treatment of lions and other wild animals, the minister told the House.Other measures include building speedbreakers and installing signboards on roads passing through sanctuary areas, regular foot patrolling in forests, building parapet walls for open wells near forests, putting up fences on both sides of the railway track near the Gir Wildlife Sanctuary and radio-collaring Asiatic lions to track their movement, he said.

# Bengaluru Family Mysteriously Goes Missing from Bandipur Resort, Cops on Alert



....A Bengaluru-based family has mysteriously disappeared after staying at a resort near Bandipur in Karnataka's Chamarajanagar district, triggering a large-scale search operation involving police forces from Karnataka, Kerala, and Tamil Nadu.According to The Indian Express, the missing family members have been identified as 40-year-old J Nishanth, his wife Chandana, and their 10-year-old son.The family had checked into the Country Club resort on March 2 but left under unexplained circumstances the following day, leaving behind their belongings. Their car was last traced to Mangala Road in the Bandipur forest region, but there has been no sign of them since.Superintendent of Police BT Kavitha visited the resort as part of the investigation. Authorities found that Nishanth had booked the stay using a fake Bruhat Bengaluru Mahanagara Palike (BBMP) ID, raising suspicions about his motives .Investigators suspect financial distress may have contributed to their disappearance, as Nishanth was reportedly facing significant debt. Police are exploring multiple possibilities, including abduction by creditors or an attempt to evade them by going into hiding.

# DMK Leader Touches Woman's Hand, Tries To Take Bangle During Pledge Against Hindi



A video of a DMK leader touching a woman's hand and trying to take her bangle while taking a pledge against Hindi imposition has gone viral.Tamil Nadu BJP state president K Annamalai posted the clip on social media and wrote, "Mr. Zakir Hussain, DMK councilor of Ward 25 of Coonoor Municipal Council, steals bangles under the guise of anti-Hindi. 'Thirutta' (thief) and DMK can never be separated!"

Netizens Slams DMK Leader

Many have criticised the DMK leader as well as the pledge against the Hindi language. A user said, "And this whole drama about pledging against Hindi? What a joke. Why not pledge against Urdu too while they're at it? Oh wait, that would upset their vote bank politics. They'll cry about Hindi 'imposition' but won't say a word when Islamist leaders push their own agenda. Hypocrisy is literally in DMK's DNA."The second user said, "This is regular businesses of Dravidian model." The third user commented, "First learn to respect women and then take oath, all such leaders."Another netizen added, "It's holy month and Womens day. They have to do it. Women empowerment at full display. Forgot Hinthi."It comes at a time when the DMK has locked horns with the Centre over the Hindi imposition and delimitation.

DMK Targets Centre

Earlier in the day, Tamil Nadu Chief Minister M K Stalin on Wednesday targeted the BJP claiming that it does lip service to Tamil language and called it "enemy".In a social media post, "If the BJP's claim that our Hon'ble PM has great love for Tamil is true, why is it never reflected in action? Rather than installing Sengol in Parliament, uninstall Hindi from Union Government offices in Tamil Nadu. Instead of hollow praise, make Tamil an official language on par with Hindi and allot more funds for Tamil than a dead language like Sanskrit. Stop the desperate attempts to saffronise Thiruvalluvar and declare his timeless classic, Thirukkural, as India's National Book. Quoting Kurals during the Union Budget will not cut it. Honour them by ensuring special schemes, a prompt disaster relief fund, and new railway projects for Tamil Nadu."Between 2014 and 2023, the Union government allocated Rs 2,435 crore to the Central Sanskrit University and the National Sanskrit University, according to data from the Union Education Ministry. In contrast, only Rs 167 crore was allotted to the Central Institute of Classical Tamil during the same period. The funding for the promotion of Sanskrit and Hindi has seen a significant increase during these years.

# Over 90% In Hindi-Speaking States Are Monolingual, Remaining India Embraces Bilingualism: Data



The ongoing exchanges between Tamil Nadu and the Centre over Samagra Shiksha Abhiyan (SSA) funds have once again reignited the longstanding language debate.Tamil Nadu Chief Minister MK Stalin has reaffirmed the state's resistance to the imposition of Hindi and reiterated its commitment to the two-language policy.Meanwhile, Union Education Minister Dharmendra Pradhan has dismissed claims of Hindi imposition, arguing that the policy encourages multilingualism."Tamil is one of the oldest languages of our civilisation. But what is wrong if a student in Tamil Nadu learns multiple languages, including Tamil, English, and other Indian languages? There is no imposition of Hindi or any other language. Some friends in Tamil Nadu are merely playing politics," he stated in February.At its core, this dispute echoes a longstanding concern among non-Hindi-speaking states-particularly in the South-about whether the three-language formula indirectly imposes Hindi.Another critical question arises: regardless of whether the policy amounts to an imposition, does data on development indicators support the argument that English should be the preferred link language over Hindi?

**Multilingualism Among States**

Data indicates that non-Hindi speakers are generally more open to learning additional languages, whereas Hindi speakers exhibit lower levels of multilingualism, reported The Hindu.Data from the 1991 and 2011 Language Census illustrates this contrast. For instance, in 1991, 84.5% of native Tamil speakers in Tamil Nadu were monolingual, a figure that declined to 78% by 2011. Similarly, the proportion of monolingual Odia speakers in Odisha dropped from 86% to 74.5% over the same period.Conversely, in states where Hindi is the predominant first language, the proportion of monolinguals has remained high or even increased. In undivided Bihar, for example, 90.2% of Hindi speakers were monolingual in 1991. By 2011, in the divided Bihar, this figure had risen to 95.2%. Similar trends were observed in Rajasthan, Uttar Pradesh, and Himachal Pradesh.

**English as Preferred Choice**

Further analysis of language choices reveals that non-Hindi-speaking states have increasingly embraced English as a second language. In Tamil Nadu, for example, the share of native Tamil speakers who also spoke English rose from 13.5% in 1991 to 18.5% in 2011. In contrast, in Haryana, the proportion of native Hindi speakers who also spoke English declined from 17.5% to 14.6% over the same period.The adoption of Hindi as a second language has been more pronounced in states like Gujarat and Maharashtra, where a significant number of native speakers have opted to learn Hindi. In Gujarat, the share of Gujarati speakers who also spoke Hindi increased from 21.6% in 1991 to 39% in 2011.The Case for English as the Link LanguageA comparison of Human Development Index (HDI) scores across states suggests a positive correlation between English proficiency and higher living standards.States with a greater prevalence of English speakers tend to have better development indicators, whereas states with a higher proportion of Hindi speakers generally exhibit lower HDI scores.Migration patterns further support this argument. Reports from the Economic Advisory Council to the PM indicate that large numbers of people from Hindi-speaking states are migrating to non-Hindi-speaking regions in search of better economic opportunities. This suggests that English, rather than Hindi, is more effective in providing greater access and mobility, making a stronger case for it to be the preferred link language in India.

# BJP-Led Centre Pays Lip Service To Tamil For Votes, Alleges CM Stalin

Tamil Nadu Chief Minister M K Stalin on Wednesday alleged that the BJP-led union government paid mere lip service to Tamil language for the sake of votes and dubbed the ruling party at the Centre as Tamil's "enemy."Writing to party workers as part of his series on the theme of "all-time opposition to Hindi imposition," Stalin recalled DMK founder leader C N Annadurai's views on the issue. Decades ago, Anna had said that the party's objective is not to oppose Hindi, but to get equal recognition to Indian languages including Tamil.While the BJP claims that Prime Minister Narendra Modi held Tamil in high esteem and that the 3-language formula is for the growth of languages of the states, the difference in allocation of funds for Tamil and Sanskrit would make it pretty clear that they are "enemies" of Tamil, Stalin alleged.As per the Union Education Ministry's data, during the period between 2014 and 2023, the union government allotted Rs 2,435 crore to the Central Sanskrit University and the National Sanskrit University. During the same period, only Rs 167 crore was allotted to Central Institute of Classical Tamil. Fund allocation and expenditure has increased manifold for the promotion of Sanskrit and Hindi. "The union government, out-and-out, is functioning with a feeling of linguistic hegemony and pays mere lip service to Tamil for the sake of votes," the chief minister alleged.The BJP-led Centre, which is betraying Tamil Nadu by not allotting funds due to the state, is also betraying by not allocating funds for Tamil language and it is trying to "destroy" Tamil and languages of other states through the "languages of dominance," Hindi and Sanskrit. Disapproving it, the DMK president said the consequences of imposing a language could be understood by perusing the history of world.In a social media post, Stalin said: "If the BJP's claim that our Hon'ble PM has great love for Tamil is true, why is it never reflected in action? Rather than installing Sengol in Parliament, uninstall Hindi from Union Government offices in Tamil Nadu. Instead of hollow praise, make Tamil an official language on par with Hindi and allot more funds for Tamil than a dead lan-



guage like Sanskrit. Stop the desperate attempts to saffronise Thiruvalluvar and declare his timeless classic, Thirukkural, as India's National Book. Quoting Kurals during the Union Budget will not cut it. Honour them by ensuring special schemes, a prompt disaster relief fund, and new railway projects for Tamil Nadu."Also, he said: "Stop wasting taxpayers' money on the nonsense of 'Hindi Pakhwadas' in Tamil Nadu. End the absurdity of imposing Sanskrit names like Antyodaya, Tejas, and Vande Bharat on Tamil Nadu's trains. Revert to the practice of naming them in Tamil, like Chemmozhi, Muthunagar, Vaigai, Malaikottai, Thirukkural Express, etc. Love for Tamil is proven through deeds, not deception."In his letter to cadres, the chief minister, further, said: "All Indian languages including Tamil listed in the 8th schedule of the Constitution are India's national languages." However, if Hindi alone is claimed to be the national language, it is a manifestation of dominance.Claiming that Sanskrit is India's root language is an "attempt to consign us to servitude." If Sanskrit is taken as the root language, it meant that all other languages originated only from it. "That is, they are trying to establish that all the languages in India had their roots in Sanskrit. It was linguist Robert Caldwell who had, 175 years ago, by way of his studies had made it known to the world that Dravidian languages including Tamil had unique characteristics," Stalin said.On March 4, Stalin wondered why the union government has not facilitated setting up of an institution to teach Tamil or other south Indian languages to people of states in north India.

## Trump Declares 'America Is Back' In First Congress Address, Says US Will No Longer Be 'Woke'

US President Donald Trump delivered a triumphant speech to Congress on Tuesday, celebrating a series of decisive policy changes that have reshaped America's foreign relations, sparked trade disputes with key allies, and significantly reduced the federal workforce-all within his first six weeks in office."My fellow citizens, America is back," Trump declared, receiving a standing ovation from Republican supporters. "Our nation stands on the brink of a historic resurgence-one the world has never seen before and may never see again. We have achieved more in 43 days than what others did in the last four years," the US President stated.During his speech, Trump highlighted his administration's swift action to ban diversity and inclusion programmes within the federal government and to dismiss employees responsible for promoting such initiatives.In his first address to Congress since taking office on January 20, Trump outlined the economic challenges facing the United States, stressing his administration's urgent focus on relief measures for struggling Americans."Among my very highest priorities is to rescue our economy and get dramatic and immediate relief to working families. As you know, we inherited, from the last administration, an economic catastrophe and an inflation nightmare," the President said.Speaking triumphantly about his legal battles, Trump claimed victory over what he described as politically motivated prosecutions. He also boasted about having survived four criminal prosecutions-only one of which has gone to trial-while reiterating his long-standing claim that the Justice Department had been used as a political weapon against him."We've ended weaponised government where, as an example, a sitting president is allowed to viciously prosecute his political opponent like me. How did that work out," he remarked.Trump also defended his tariff campaign, despite concerns that it could lead to higher consumer prices and slow economic growth."Whatever they tariff us, we tariff them. Whatever they tax us, we tax them," he stated. "If they do non-monetary tariffs to keep us out of their market, then we do non-monetary barriers to keep them out of our market."In a sharp critique of the Biden administration's economic policies, Trump blamed his predecessor for what he called an "economic catastrophe" characterised by soaring inflation and rising living costs."We inherited from the last administration an economic catastrophe and an inflation nightmare. Their policies drove up energy prices... drove the necessities of life out of reach for millions of America... we suffered the worst inflation in 48 years... as President, I am fighting every day to reverse this damage and make America affordable again," he stated.In a sweeping declaration against diversity, equity, and inclusion (DEI) initiatives, Trump vowed to dismantle such policies across government, the private sector, and the military."We have ended the tyranny of so-called diversity, equity and inclusion policies all across the entire Federal Government and indeed the private sector and our military. Our country will be woke no longer. We believe that whether you are a doctor, accountant, lawyer or an Air Traffic Controller - you should be hired and promoted based on skill and competence, not race or gender... The Supreme Court, in a brave and very powerful decision, has allowed us to do so," the President declared.

## Trump Announces Reciprocal Tariffs On India, Other Nations Starting April 2



During his first address of his second term to a joint session of Congress, United States President Donald Trump strongly defended his stringent tariff policy, reiterating that the US has long faced high tariffs from multiple countries, including India."If you don't make your product in America under the Trump administration, you will pay a tariff, and in some cases, a rather large one. Other countries have used tariffs against us for decades and now it's our turn to start using them against those other countries," Trump declared during his speech.Listing nations that he claimed impose "tremendous" tariffs on the US, Trump specifically mentioned India. "On average, the European Union, China, Brazil, India, Mexico and Canada ...have you heard of them? And countless other nations charge us tremendously high tariffs than we charge them," he stated.Highlighting India in particular, Trump said, "India charges us auto tariffs higher than 100 percent."He further compared tariff imbalances, saying, "China's average tariff on our products is twice what we charge them and South Korea's average tariff is four times higher."

**April 2 Tariffs to Take Effect**

Trump announced that the US would introduce reciprocal tariffs on several nations starting from April 2, intentionally avoiding April 1 so as not to coincide with "April Fools' Day.""On April 2nd, I wanted to make it April 1st but didn't want it to be accused of April Fools' Day... it's a lot of money... April 2nd reciprocal tariffs kick in, whatever they tariff us, we will tariff them, a reciprocal back and forth... if they do non-monetary tariffs to keep us out of their market, we will do non-monetary barriers to keep them out of our market," Trump stated.His announcement on reciprocal tariffs was met with resounding applause and a standing ovation from his loyal supporters in Congress.The announcement follows the US government's decision on Tuesday to proceed with punitive 25 percent tarffs on its neighbouring trade partners, Canada and Mexico. Additionally, tariffs on Chinese goods were doubled from 10 percent to 20 percent, with the US citing Beijing's alleged inaction regarding fentanyl production as a key factor.

# Actress Nabbed With Gold Belt At Airport!

Kannada actress Ranya Rao has landed in serious trouble after being arrested by the Directorate of Revenue Intelligence (DRI) at Bengaluru's Kempegowda International Airport. Ranya was caught smuggling 14.8 kg of gold, valued at approximately Rs 12.5 crore. The gold was cleverly hidden in a custom-made belt worn around her body, with an additional 800 grams concealed in her clothing.The arrest took place on Monday night, after DRI officials, acting on a tip-off, intercepted Ranya when she arrived from Dubai on an Emirates flight. Due to her frequent international travel, she had been under surveillance for a while. During interrogation, Ranya reportedly claimed she was forced into smuggling and even tried to use her influence, falsely claiming to be the



daughter of Karnataka's DGP to escape scrutiny at the airport.Following her arrest, Ranya was produced before the Special Court for Economic Offences on March 4 and has been remanded to judicial custody for 14 days. Officials are now investigating her possible links to a larger smuggling network operating between Dubai and India. The probe is also looking into whether any local police officials were misled or involved in helping her movement through the airport.Ranya Rao, who made her debut in Maanikya alongside Sudeep and later acted in Pataki and Wagah, was considered a rising talent in South Indian cinema. However, this shocking smuggling scandal has put her career and reputation at stake. Meanwhile, DGP Ramachandra Rao has officially denied any connection with the actress, clarifying that she had not visited their home since her marriage four months ago.










# ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి ఎఫెక్ట్ - స్టీవ్ స్మిత్ షాకింగ్ నిర్ణయం



ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా సెమీ ఫైనల్ లో ఆస్ట్రేలియా ఓటమి అనంతరం స్టీవ్ స్మిత్ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాడు.ఆస్ట్రేలియా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ స్టేజ్ లో కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే పూర్తిగా ఆడింది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ రద్దు కాగా, అఫ్ఘానిస్థాన్ తో జరిగిన మ్యాచ్ కూడా మధ్యలోనే వర్షం వల్ల క్యాన్సిల్ అయింది. కేవలం ఇంగ్లాండ్ పై ఆడిన మ్యాచ్ లో మాత్రమే గెలిచింది. ఇక సెమీఫైనల్ లో భారత్ చేతిలో ఓడి ఇంటిముఖం పట్టింది. మరోవైపు భారత్ ఆడిన అన్నీ మ్యాచుల్లో (గ్రూప్ స్టేజ్ లో బంగ్లా, పాకిస్థాన్, న్యూజిలాండ్) విజయం సాధించింది. సెమీస్ లో ఆసీస్ పై కూడా గెలిచి ఫైనల్ కు అర్హత సాధించింది.

**సెమీస్ లో టాప్ స్కోరర్ గా...**

టీమిండియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా తరఫున స్టీవ్ స్మిత్ టాప్ స్కోరర్గా రాణించాడు. అతడు 96 బంతుల్లో 73 పరుగులు సాధించాడు. ఇక రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇదే అతడికి చివరి వన్డే ఇన్నింగ్స్ అయినట్లైంది. ఆసీస్ తరఫున 170 వన్డేలు ఆడిన స్టీవ్ స్మిత్ ప్రపంచ మేటి బ్యాటర్ గా ఎదిగాడు. అందులో 43.28 సగటుతో స్ట్రైక్ రేట్ 86.96తో 5,800 పరుగులు సాధించాడు. 12 శతకాలు, 35 అర్ధ శతకాలు బాదాడు. వన్డేల్లో స్మిత్?కు అత్యధిక వ్యక్తిగత స్కోరు 164 పరుగులు. 2016లో న్యూజిలాండ్?పై దీన్ని చేశాడు. అలానే 28 వికెట్ కూడా తీశాడు.

# కేఎల్ రాహుల్ విషయంలో కోహ్లీ జోస్యం! - చెప్పిందే నిజమైందిగా



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తొలి సెమీఫైనల్ విజయంలో కీలకంగా వ్యవహరించిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వేసిన అంచనానే నిజమైంది. ఈ సెమీ ఫైనల్ పోరులో అతడు చెప్పినట్టుగానే కేఎల్ రాహుల్ విషయంలో జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**కోహ్లీ అసలేం చెప్పాడంటే?**

సెమీఫైనల్ లో అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్కు అర్హత సాధించింది. అయితే ఈ మ్యాచ్ లో కేఎల్ రాహుల్ క్రీజులో కుదురుకున్నాక ధాటిగా బ్యాటింగ్ చేశాడు. దీంతో భారత్ జట్టు వడివడిగా లక్ష్యం దిశగా వెళ్లింది. అయితే ఆ సమయంలోనే సెంచరీ బాదుతాడనుకున్న కోహ్లీ ఔటై పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత రాహుల్ తో కలిసి హార్దిక్ కూడా బ్యాట్ ఝుళిపించడంలో భారత్ లక్ష్యానికి దాదాపుగా చేరుకుంది. కానీ ఆ సమయంలో హార్దిక్ సిక్స్ కొట్టడానికి ప్రయత్నించబోయి ఔటయ్యాడు.అయితే అప్పుడు డ్రెస్సింగ్ రూమ్ లో ఉన్న భారత ఆటగాళు డల్ అవ్వలేదు కానీ, చివరి ఓవర్ ను కేఎల్ రాహుల్ ఎలా ముగిస్తాడన్న ఆత్రుతతో కనిపించారు. కెప్టెన్ రోహిత్ శర్మ కూర్చొని మ్యాచ్ వీక్షిస్తుండగా, కోహ్లీ నిల్చొని చూస్తున్నాడు. అప్పుడే కోహ్లీ.. రోహిత్ వైపు తిరిగి రాహుల్ కచ్చితంగా అద్భుతమైన సిక్స్ బాదుతాడని చెప్పాడు.ఆఫ్ స్పిన్నర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ బౌలింగ్ యాక్షన్, రాహుల్ షాట్ బాదుతాడని ఇమిటేట్ చేసి చూపించాడు. విరాట్ చెప్పినట్టుగా కేఎల్ రాహుల్.. మ్యాచ్ ను సిక్స్ తో ముగించాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్ లో భారత ఆటగాళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. ప్రస్తుతం ఈ వీడియోనే నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది. రాహుల్ విషయంలో కోహ్లీ అంచనానే నిజమైందిగా అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# డైరెక్టర్ తప్పుడు ఆరోపణలు చేశాడంటున్న హీరోయిన్



ఓటీటీ ద్వారా బాగా ఫేమస్ అయిన మలయాళ నటి అనస్వర రాజన్. 15వ ఏటనే ఇండస్ట్రీకి వచ్చిన అనస్వర తక్కువ కాలంలోనే వరుస సినిమాలతో బిజీ అయిపోయింది. మమ్ముట్టి, మోహన్లాల్ లాంటి సీనియర్ నటులతో నటించిన అనస్వర తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అమ్మడు నటించిన మిస్టర్ %డ% మిసెస్ బ్యాచిలర్ సినిమా ఇప్పుడు రిలీజ్ కు రెడీ అయింది.ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర డైరెక్టర్ దీపు కరుణకారన్ అనస్వరపై చేసిన ఆరోపణలకు ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అసలు విషయానికొస్తే ఇంద్రజిత్ సుకుమారన్, అనస్వర రాజన్ హీరో హీరోయిన్లుగా మిస్టర్ ,మిసెస్ బ్యాచిలర్ అనే మూవీ చేశారు. ఈ సినిమా వాస్తవానికి గతేడాది ఆగస్టులోనే రిలీజ్ కావాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల సినిమా వాయిదా పడింది.అయితే కొన్నాళ్ల కిందట ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్న డైరెక్టర్ దీపు కరుణాకరన్, తమ సినిమా హీరోయిన్ అనస్వర రాజన్ ప్రమోషన్స్ కు అసలు సహకరించట్లేదని చెప్పడంతో దానిపై అనస్వర రెస్పాండ్ అయింది. డైరెక్టర్ అన్నీ అబద్ధాలే చెప్తున్నాడని, ఈ సినిమా కోసం ఇచ్చిన ఒకే ఒక ప్రమోషనల్ ఇంటర్వ్యూ తనదేనని, తన సోషల్ మీడియాలో కూడా సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ చేశానని తెలిపింది.అంతేకాదు ఆగస్టు లో రిలీజ్ అవాల్సిన సినిమా డేట్ మారుతున్న విషయం కూడా తనకు చెప్పలేదని, తనకు సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు చేసి తన పరువు తీయాలని ట్రై చేస్తే తాను ఎంతదూరమైనా వెళ్తానని ఆమె హెచ్చరించింది.ఇప్పటికే డైరెక్టర్ దీపు కరుణాకరన్పై అనస్వర రాజన్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు ఫిరాద్యు చేయగా, ప్రస్తుతం ఈ గొడవ మలయాళ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే అనస్వర రాజన్ నటించిన హిట్ సినిమా రేఖా చిత్రం ఈ శుక్రవారం నుంచి ఓటీటీలోకి రానుంది.

# లేడీ సూపర్ స్టార్ అని పిలవద్దు, కంఫర్ట్ గా ఉండలేకపోతున్నా: నయనతార



భారత చలన చిత్ర రంగంలో హీరో హీరోయిన్లకు వారి పేరు ముందు ప్రత్యేక ట్యాగ్లు ఉండడం మామూలే. ఎన్నో సినిమాలు చేసి ఆడియన్స్ ను అలరిస్తూ తనదైన నటనతో ఆకట్టుకుంటున్న నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకుంటూ ఉంటారు. ఇక అసలు విషయానికొస్తే నయనతార ఎప్పుడూ ఏదో విషయంలో వార్తల్లోనే ఉంటుంది.మొన్నా మధ్య ధనుష్ తో గొడవ, కోర్టు కేసుల విషయంలో వార్తల్లో నిలిచిన నయన్, ఇప్పుడు తనను అభిమానులు ప్రేమగా పిలుచుకునే లేడీ సూపర్ స్టార్ అనే పేరుతో పిలవొద్దని చెప్తూ ఓ బహిరంగ లేఖ రాసి దాని ద్వారా వార్తల్లో నిలిచింది. ఆ పేరుతో కంఫర్ట్ గా ఉండలేనని, దయచేసి తనను అలా పిలవొద్దని నయన్ కోరింది.నటిగా తన జర్నీలో, సక్సెస్లో, తను కష్టాల్లో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్న అందరికీ థ్యాంక్స్ చెప్పిన నయనతార, తన లైఫ్ ఓపెన్ బుక్ అని, అభిమానుల ప్రేమతో తాను చాలా సంతోషంగా ఉన్నానని, ఫ్యాన్స్ లో చాలామంది తనను లేడీ సూపర్ స్టార్ అని పిలుస్తున్నారని, తనపై ప్రేమ, అభిమానంతో అలా పిలవడం తనకు చాలా సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తున్నప్పటికీ తనను నయనతార అని మాత్రమే పిలవాలని అభిమానులను లేఖ ద్వారా కోరింది.నయనతార పేరు తన గుండెకు చాలా దగ్గరగా ఉంటుందని, ఆ పేరే తనెవరో తనకు తెలియచేస్తూ ఉంటుందని, బిరుదులు, పొగడ్తలు, ప్రశంసలు వెలకట్టలేనివని, కానీ కొన్నిసార్లు అవి మనల్ని కంఫర్ట్ గా ఉండనీయవని నయనతార తెలిపింది. ఎప్పటికీ ఆడియన్స్, ఫ్యాన్స్ సపోర్ట్ తనకుంటుందని నమ్ముతున్నట్టు చెప్పిన నయన్, తానెప్పుడూ కష్టపడుతూనే ఉంటానని, సినిమా మనందర్నీ ఒకటిగా ఉంచుతుందని, నయనతార ఎప్పటికీ నయనతారనే అని లెటర్ లో రాసుకొచ్చింది నయన్.అయితే గతంలో తమిళ స్టార్ హీరో అజిత్ తనను తలా అని పిలవొద్దని చెప్తూ, తనకున్న అఫీషియల్ ఫ్యాన్స్ క్లబ్ ను కూడా రద్దు చేయగా, కమల్ హాసన్ కూడా తనకు ఉలగనాయగన్ అనే ట్యాగ్ తో పిలవొద్దని చెప్పారు. ఇప్పుడు అదే క్లబ్ లోకి నయనతార కూడా జాయినై తనను తన పేరుతో మాత్రమే పిలవాలని, లేడీ సూపర్ స్టార్ అని పిలవొద్దని ఫ్యాన్స్ కు పిలుపునిచ్చింది.

# వింత సమస్యతో నవ్వుతున్న లైలా



సౌత్ సినీ ఇండస్ట్రీలో తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ లైలా. చొట్టబుగ్గల సుందరిగా తన నవ్వుతో ఆడియన్స్ మనసుల్ని గెలుచుకున్న లైలా కెరీర్లో ఎన్నో సక్సెస్లు అందుకుంది. మధ్యలో సినిమాలకు దూరమైన లైలా మళ్లీ 2022లో కార్తీ నటించిన సర్దార్ సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది.ఆ తర్వాత దళపతి విజయ్ హీరోగా చేసిన ది గోట్ సినిమాలో కూడా కనిపించి మెప్పించింది. ఇప్పుడు తాజాగా ఆది పినిశెట్టి శబ్ధం సినిమాలో లైలా కీలకపాత్రలో కనిపించింది. శబ్ధం సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో పాటూ లైలాకు కూడా మంచి ప్రశంసలొస్తున్నాయి. శబ్ధం ప్రమోషన్స్ లో భాగంగా లైలా తనకున్న ఓ వింత సమస్యను బయటపెట్టింది.నవ్వకుండా ఉండటం తన వల్ల కాదని, అలా ఉంటే వెంటనే తనకు కళ్ల నుంచి నీళ్లొస్తాయని తెలిపింది. అయితే తన సమస్యను తెలుసుకున్న తమిళ హీరో విక్రమ్, శివపుత్రుడు షూటింగ్ టైమ్ లో నవ్వకుండా ఓ నిమిషం పాటూ ఉండాలని తనతో బెట్ వేశాడని, కానీ 30 సెకన్లలోనే తాను ఏడవడం మొదలుపెట్టానని, దాని వల్ల తన మేకప్ మొత్తం పాడైపోయిందని లైలా ఆ రోజుల్ని గుర్తు చేసుకుంది.తనంతట తాను నవ్వు ఆపడానికి ఎప్పుడు ప్రయత్నించినా సరే ఆమెకు తెలియకుండానే కన్నీళ్లు వచ్చేస్తాయని, ఈ వింత ఆరోగ్య సమస్యతోనే తాను ఎప్పుడూ నవ్వుతూ ఉంటుందని లైలా వెల్లడించింది. లైలా సమస్య గురించి తెలుసుకున్న ఆమె ఫ్యాన్స్ ఇలాంటి సమస్యలు కూడా ఉంటాయా అని షాకవుతున్నారు.ఇక లైలా కెరీర్ విషయానికొస్తే 1996 నుంచి 2006 వరకు తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేసిన ఆమె ఎన్నో సూపర్ హిట్లు అందుకుంది. 2006లో మెహ్దినీని పెళ్లి చేసుకుని పూర్తిగా సినిమాలకు దూరమైంది. లైలా భర్త ఇరాన్ కు చెందిన బిజినెస్ మ్యాన్ కాగా ఈ జంటకు ఇద్దరు అబ్బాయిలున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM